టెలికాం రంగం.. పొరుగు సేవలకు ఊతం

- సేవలు వస్తువుల వలే కంటికి కనిపించవు. సేవ అనేది చేసిన పని స్వభావాన్ని తెలుపుతుంది.
- సేవ అనేది వస్తువు ఉత్పత్తికి భిన్నమైనది. సేవలు అంటే ఉచితంగా కాని, ప్రేమ అంకితభావంతో కాని చేస్తున్న పనులు కావు. వాటికి కచ్చితంగా ఆర్థిక చెల్లింపులు ఉండాలి. ఆదాయం పొందుతూ ఉండాలి.
- సేవా కార్యకలాపాలనేవి వ్యవసాయం లేదా పరిశ్రమల్లో తయారవుతున్నట్లు వస్తువులను ఉత్పత్తి చేయవు. ఇవి వ్యవసాయానికి పరిశ్రమలకు ఒక ప్రత్యేకమైన రీతిలో సహకరిస్తాయి.

కొన్ని ముఖ్యమైన సేవలు

1. **విద్య:** పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యాయులు, పరిపాలన సిబ్బంది సేవలు అందిస్తారు.
2. **ఆరోగ్య వైద్య సేవలు:** ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల్లో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఆరోగ్య సేవలందిస్తారు.
3. **వర్తక వాణిజ్యం:** హోల్‌సేల్ (టోకు), రిటైల్ (చిల్లర) వర్తకులు వస్తువులను అమ్మటం ద్వారా వాణిజ్య సేవలు అందిస్తారు.
4. **ప్రభుత్వ పరిపాలన:** గ్రామీణ, నగర పంచాయతీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే సేవలు ఈ వర్గానికి చెందుతాయి.
5. **రక్షణ రంగం:** త్రివిధ దళాలకు చెందిన సైనికుల కార్యకలాపాలు ఈ రంగానికి చెందినవి.
6. **విత్త కార్యక్రమాలు:** బ్యాంకులు, బీమా సంస్థలు, స్టాక్ మార్కెట్లు, మొదలైన సంస్థలు అందించే సేవలు ఈ రంగానికి చెందినవి.
7. **వ్యక్తిగత సేవలు:** ఇళ్లలో పని చేసేవారు, బట్టలు ఉతికేవారు, అద్దకం సేవలు, బ్యూటీ పార్లర్ సేవలు, టైలరింగ్ పనివారు, ఫొటో, వీడియో స్టూడియోవారు అందించే సేవలు.
8. **రవాణా, వార్తా ప్రసారం:** రోడ్డు, రైలు, వాయు, జల రవాణా సేవలు, టెలివిజన్ చానెళ్లు, వార్తా పత్రికలు, పోస్టాఫీసులు, టెలిఫోన్
9. **ఇతర సేవలు:** వినోదం, సమాచార సాంకేతిక పరిశ్రమలు, చిత్ర నిర్మాణం, టి.వి. సినిమా, పర్యాటకం నటులు మొదలైన సేవలు.

సేవారంగ ప్రాధాన్యం

- ప్రజల జీవన స్థాయి పెరిగే కొలది, మెరుగైన ఆదాయాలు పొందేకొద్ది వారి వినియోగ వ్యయంలో మార్పులు వస్తాయి.
- వారు పెరిగిన ఆదాయంలో అధిక భాగం సేవా సంబంధ కార్యకలాపాలైన విద్య, వైద్యం, వినోదం, ఆహారం, పర్యాటక రంగం మొదలైన వాటిపై ఖర్చు చేస్తారు.
- భారతదేశంలో ఉద్యోగాలు చేసే వారిలో 1/4వ వంతు సేవా కార్యకలాపాలు కలిగి ఉన్నారు.
- కాబట్టి దేశాభివృద్ధి ప్రక్రియతోపాటు సేవా రంగం కూడా వృద్ధి చెందుతుంది.
- వ్యవసాయ పరిశ్రమలకు మద్దతు ఇచ్చేవి సేవా రంగంలోకి వస్తాయి. అన్ని వ్యాపార కార్యకలాపాలు సేవా రంగంలోకి వస్తాయి.
- నేరుగా ఉత్పత్తికి దోహదం చేయని అత్యవసర కార్యక్రమాలు కూడా సేవా రంగంలోకి వస్తాయి.
- సేవా రంగ పరిధిలోకి వచ్చే కొన్ని అంశాలు రవాణా ప్రసార సాధనాలు, టీచర్లు, డాక్టర్లు, లాయర్లు, బట్టలు ఉతికేవారు, జుట్టు కత్తిరించేవారు, చెప్పులు తయారు చేసేవారు, జమా ఖర్చు లెక్కలు చూసేవారు, బ్యాంకుల్లో పని చేసేవారు మొదలైనవారు.
- వినోద పరిశ్రమ, వార్తా ప్రసార సంస్థలు, కేబుల్ టెలివిజన్ చానల్‌లో ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నాయి. పట్టణాల్లో, నగరాల్లో ఇంటర్నెట్‌లు, కేఫ్‌లు, పబ్లిక్ టెలిఫోన్ బూత్‌లు సర్వసాధారణంగా కనిపిస్తాయి.
- సాధారణంగా వాణిజ్య, ప్రకటన రంగం కూడా కొత్త ఉద్యోగ అవకాశాలను తీసుకొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానంలోని మార్గాల వల్ల బ్యాంకింగ్, బీమా రంగాల్లో ఎన్నో కొత్త కార్యకలాపాలు కల్పిస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు- సేవలు ఎగుమతులు

- సాంకేతిక పరిజ్ఞానంలో నిరంతర మార్పు సేవా రంగాన్ని ముందుకు నడిపిస్తుంది.
- 1990ల ప్రథమార్థంలో సమాచార, సాంకేతిక పరిజ్ఞానంలో చోటుచేసుకున్న మార్పులు కొత్త తరహా ఉపాధిని సృష్టించాయి.
- టెలీ కమ్యూనికేషన్‌ల అనుసంధానాన్ని ఉపయోగించుకొని వ్యాపార నిర్వహణలో పొరుగు సేవలు (Business Processes Outs ourcing- BPO) అందించే రంగం వృద్ధి చెందినవి.
- BPO ఉద్యోగులు తాము ఉన్నచోటు నుంచి ప్రపంచంలో ఎక్కడ ఉన్నవారికైనా సేవలను అందిస్తున్నారు.
- ప్రధాన నగరాల్లో స్థాపించిన ఎన్నో ఐటీ సంస్థలు అత్యంత నిపుణులైన ఇంజినీర్లను నియమించుకుని ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్ సేవలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలకు అందిస్తున్నాయి.
- సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు, పారిశ్రామిక రంగంలో ఉన్న గట్టి పోటీ వల్ల చాలా పరిశ్రమలు తమ కార్యకలాపాల్లో అధిక భాగాన్ని సేవా రంగం వైపు మళ్లించాయి. వాటిని వారే చేయకుండా బయట నుంచి జరిగేలా చూస్తారు.
- అనేక వస్తు తయారీ సంస్థలు పరిశోధన, అభివృద్ధి ఖాతాల నిర్వహణ, న్యాయపరమైన సేవలు, వినియోగదారుల సేవలు ప్రజా సంబంధాలకు సంబంధించిన సేవలు, ఇతరాలు పొరుగు సేవల నుంచి పొందుతున్నాయి.
- సాంకేతిక పరిజ్ఞానంలో మార్పుల వల్ల వాణిజ్య ప్రకటనల రంగం, బ్యాంకింగ్, బీమా, వినోద పరిశ్రమ, వార్తాప్రసార సంస్థలు మొదలైన రంగాల్లో నూతన కార్యకలాపాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి.
- సేవా రంగంలో ఉన్న ఉత్పత్తిదారులు అధిక మొత్తంలో కంప్యూటర్లను, ఉపకరణాలను తక్కువ సంఖ్యలో అత్యంత నిపుణులైన వ్యక్తులను నియమించుకుంటారు.
- దీనివల్ల దేశంలో ఉన్న నిరుద్యోగాన్ని తగ్గించడంలో పెరుగుతున్న సేవా రంగం ఎలాంటి సహకారం అందించలేకపోతున్నది.
- ఏదైనా ఒక సమాచారాన్ని ఇంటర్నెట్ లేదా ఫోన్ ద్వారా వినియోగదారులకు తెలియజేసే కేంద్రాన్ని 'కాల్ సెంటర్' అంటారు.
- పట్టణాల్లో కాల్‌సెంటర్లు ఉంటాయి. వీటి ద్వారా సేవలను దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న వారికి కూడా అందించవచ్చు. **ఉదా:** లండన్‌లో ఉన్న ఒక స్త్రీ తన బ్యాంకు డిపాజిట్ల సమాచారాన్ని లేదా వైద్యశాలకు సంబంధించిన సమాచారాన్ని భారతదేశంలో ఉన్న ఒక నగరంలోని కాల్‌సెంటర్ ద్వారా తెలుసుకుంటుంది.

పొరుగు సేవలు

- కొన్ని రకాల సేవా కార్యకలాపాలు వేరొకరికి బదిలీ చేసి బయటివారి నుంచి జరిగేలా చేయడాన్ని పొరుగు సేవలు అంటారు.
- దీంతో వారు తిరిగి వ్యవసాయ రంగానికైనా వెళ్లిపోవాలి లేదా నైపుణ్యంతో సంబంధం లేని తక్కువ ఆదాయాన్నిచ్చే సేవా కార్యకలాపాల్లోనైనా నిమగ్నమవ్వాలి.

సమాచార, సాంకేతిక రంగాల్లో ఒత్తిడి

- ఈ రోజుల్లో యువత సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కావాలని కలలు కంటున్నది.
- ఈ రంగంలో అధిక ఆదాయం లభిస్తుంది. కానీ పని ఒత్తిడి అధికంగా ఉంటుంది.
- ఈ రంగంలోని వారు సాంఘిక జీవనం కోల్పోతారు. యాంత్రికమైన జీవనానికి అలవాటుపడతారు.

చిల్లర వర్తకంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

- 2012 నుంచి భారతదేశంలో విదేశీ కంపెనీలు సరుకులు అమ్మడానికి చిల్లర దుకాణాలు ప్రారంభించడానికి అనుమతి లభించింది.
- ఈ విధంగా అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. దీనికి సంబంధించి ప్రతికూల, అనుకూల వాదనలు ఉన్నాయి.

ఉదా: భద్రతా సేవలు న్యాయపరమైన సేవలు
పరిశోధన, అభివృద్ధి వినియోగదారుల సేవలు
ఖాతాల నిర్వహణ
ప్రజా సంబంధాలకు సంబంధించిన సేవలు

- కొన్ని సంవత్సరాల క్రితం వరకు సంస్థలు భద్రతా సిబ్బందిని స్వయంగా నియమించుకొని వాళ్ల జీవితాలను సంస్థలోని జీతాలపట్టీ నుంచి చెల్లించేవారు.
- కానీ ఈ రోజుల్లో ఈ వ్యయాన్ని తగ్గించుకోవటానికి, సామాజిక భద్రత అవసరాల దృష్ట్యా చాలా సంఖ్యలో పరిశ్రమలు పొరుగు సేవల నుంచి భద్రతా సేవలు పొందుతున్నాయి.

ఉపాధి అవకాశాల కొరత, తక్కువ ఆదాయాన్నిచ్చే సేవల్లో ఉపాధి

- వస్త్ర పరిశ్రమ వంటివి మూతపడటం వల్ల ఆయా ఫ్యాక్టరీల్లో పని చేస్తున్నవారు చిన్న అమ్మకందారులుగా, రిక్షా లాగే వాళ్లుగా తక్కువ ఆదాయ సేవా కార్యకలాపాల వైపు మళ్లుతున్నారు.
- ఈ మార్పు పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగితను సృష్టిస్తున్నది. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు ఉపాధి కోసం వచ్చే వారికి ఉపాధి అవకాశాలు లభించడం లేదు.

డీఎస్సీ ప్రత్యేకం
అర్థశాస్త్రం

అనుకూల వాదనలు

- పెద్ద విదేశీ సూపర్ మార్కెట్ కంపెనీలకు పంట ఉత్పత్తులను నేరుగా అమ్మటం రైతులకు లాభసాటిగా ఉంటుంది.
- సరైన నిల్వ సౌకర్యాలు లేనందున వ్యవసాయోత్పత్తుల్లో 20-40 శాతం వృథా అవుతున్నాయి. బహుళజాతి కంపెనీలు ఆధునిక నిల్వ సౌకర్యాల ద్వారా ఈ నష్టాన్ని నివారిస్తాయి.
- నూతనంగా ఉద్యోగాలు సృష్టించబడతాయి.
- పెద్ద, మధ్య తరగతి రైతులు ఎక్కువ లాభపడతారు.
- పెద్ద సూపర్ మార్కెట్ల కొనుగోళ్ల వలస వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకీ పెరిగి వ్యవసాయ ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల క్రమంగా వ్యవసాయ కూలీరేట్లు పెరుగుతాయి.
- విదేశీ చిల్లర వ్యాపారులు రైతులతో ఒప్పందం కుదుర్చుకొని వడ్డీవ్యాపారుల కంటే తక్కువ వడ్డీకి అప్పులు సమకూర్చవచ్చు.
- మెరుగైన నిల్వ సౌకర్యాల కారణంగా బహుళజాతి కంపెనీలు పెద్ద మొత్తంలో సరుకు కొనుగోలు చేయడంతో రైతులకు వడ్డీ వ్యాపారులతో పోలిస్తే ఇది ప్రయోజనకారిగా ఉంటుంది.

ప్రతికూల వాదనలు

- విదేశీ పెట్టుబడి కంపెనీలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి తక్కువ ధరలకు తమ సరకును అమ్మే విధంగా రైతులపై ఒత్తిడి తెస్తాయి.
- ప్రభుత్వం నిల్వ సౌకర్యాలు అభివృద్ధి పరిచి ఈ నష్టాన్ని నివారించవచ్చు. వృథా అవుతున్నదని చెప్పబడుతున్న ఈ పరిమాణం కొంత అతిశయోక్తిగా ఉన్నది. నిల్వ సౌకర్యాలపై పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడం లేదు.
- సంప్రదాయ, చిల్లర వర్తకులు ఉపాధిని కోల్పోతారు.
- కూలీల ఉపాధి అవకాశాలు క్షీణిస్తాయి.
- ఇది రైతులకు అంత మేలు చేయదు. కానీ గుడ్డిలో మెల్ల అని చెప్పుకోవచ్చు.
- నిల్వ సౌకర్యాలపై పెద్ద మొత్తంలో బహుళజాతి కంపెనీలు పెట్టుబడులు పెడతాయనటంలో వాస్తవం లేదు.

ప్రాక్టీస్ బిట్లు

1. **కింది వాటిలో సేవారంగ కార్యకలాపం కానిది?**
   1) బ్యాంకింగ్ 2) విద్య
   3) రోడ్ల నిర్మాణం 4) టోకు వ్యాపారం
2. **టెలీ కమ్యూనికేషన్‌ల అనుసంధానం ద్వారా ప్రపంచంలో ఎక్కడ ఉన్నవారికైనా సేవలందించే విధానం?**
   1) పొరుగు సేవలు 2) కేంద్ర సేవలు
   3) విదేశీ సేవలు
   4) కమ్యూనికేషన్ సేవలు
3. **కింది వాటిలో విత్తరంగ సేవా కార్యకలాపం?**
   1) బీమా 2) చిల్లర వ్యాపారం
   3) కమ్యూనికేషన్ 4) రవాణా
4. **భారతదేశంలో అత్యధిక నిపుణుల కొరత ఏ రంగంలో ఉంది?**
   1) రవాణా 2) వైద్య
   3) విద్య 4) వ్యవసాయం

సమాధానాలు
1. 3 2. 1 3. 1 4. 2

భారతదేశంలోని సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కులు

ప్రాంతం	రాష్ట్రం
శ్రీనగర్	జమ్మూకశ్మీర్
నోయిడా	ఉత్తరప్రదేశ్
ఇండోర్	మధ్యప్రదేశ్
కోల్‌కతా	పశ్చిమబెంగాల్
భువనేశ్వర్	ఒడిశా
హైదరాబాద్	తెలంగాణ
చెన్నై	తమిళనాడు
తిరువనంతపురం	కేరళ
బెంగళూరు	కర్ణాటక
ముంబయి	మహారాష్ట్ర
విశాఖపట్నం	ఏపీ

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

సివిల్ జడ్జి పోస్టులు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ పరిధిలోని సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 150
- **పోస్టులు:** సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వీటిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్-31, బదిలీ ద్వారా-15, యాంటిసిపేటెడ్/ఫ్యూచర్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్- 90
  అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్ లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 17
- **వెబ్‌సైట్:** https://tshc.gov.in

ఐఐసీటీలో..

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 42
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసోసియేట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** మే 1, 2
- **వెబ్‌సైట్:** https://www.iict.res.in/ CAREERS

హాల్‌లో..

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 4
- **పోస్టులు:** సీనియర్ మెడికల్ ఆఫీసర్
- **విభాగాలు:** జనరల్ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్, మెడిసిన్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మే 13
- **వెబ్‌సైట్:**www.hal-india.co.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- **పీఐఈ:** జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

డైనారిక్‌లు ఎక్కువగా ఎక్కడ ఉన్నారు?

1. **కింది వాటిని పరిశీలించండి?**
   1) సమాజం అంటే అంతర చర్యల ప్రమాణాల నమూనా
   2) సమాజం అంటే సాధారణ ప్రయోజనం కోసం ఏర్పడేది
   3) ప్రపంచంలో ప్రతి చోట నూతన కల్పన సాధ్యం కాదని కొన్ని ప్రాంతాల్లో సాధ్యం అవుతుందని తేల్చినవారు వ్యాప్తి వాదులు
   4) శ్రేణి పరిణామక్రమ వాదం అంటే అన్ని సంస్కృతులు ఒకే రకమైన దశల గుండా పరిణామం చెందాయని చేప్పే వాదం
   పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
   ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
   సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
2. **కింది వాటిని జతపరచండి?**
   1) ద్రవిడియన్స్ ఎ) తక్కువ ఎత్తును కలిగి ఉండటం
   2) మంగోలాయిడ్ బి) తెలుపు వర్ణం
   3) కాకసాయిడ్ సి) పసుపు వర్ణం
   4) నీగ్రోయిడ్ డి) నలుపు వర్ణం
   1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
   2) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
   3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. **కింది వాటిని పరిశీలించండి?**
   1) భారతీయ సమాజం సంప్రదాయకంగా కుల ఆధారిత సమాజం
   2) భారతీయ సమాజం బహుముఖమైనది, బాహుళ్య సమాజం
   3) భారతీయ సమాజాన్ని మెగస్తనీస్ 6 వర్గాలుగా విభజించారు
   4) భారతీయ సాంస్కృతిక వారసత్వం అతి ప్రాచీనమైనది
   పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
   ఎ) 1, 2, 3 బి) 1, 2, 4
   సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
4. **జజ్‌మాని వ్యవస్థలో సేవలందించే కులాలకు చెందినవారిని ఏమని పిలుస్తారు?**
   1) కామిన్ 2) ప్రజా
   3) యజమాని 4) జజ్‌మాని
   ఎ) 1,2 బి) 3, 4
   సి) 1, 2, 3 4) 1, 2, 3,4
5. **కింది వాటిలో సమాజానికి సంబంధించిన లక్షణాలు ఏవి?**
   1) ప్రదేశం 2) రాజ్యం
   3) వ్యక్తులు 4) ఉమ్మడి సంస్కృతి
   5) అంతర సంబంధాల వ్యవస్థ
   కింది సంకేతాలను ఉపయోగించి సరైన సమాధానం ఎంపిక చేయండి?
   ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3, 4, 5
   సి) 1, 4, 5 డి) 1, 3, 4, 5
6. **భారతదేశంలో వృత్తిపరమైన వైవిధ్యం ఉండటానికి గల కారణాలు ఏమిటి?**
   1) మత వ్యవస్థ
   2) కుల వ్యవస్థ
   3) రాచరిక వ్యవస్థ
   4) జజ్‌మాని వ్యవస్థ
   ఎ) 1, 2 బి) 2, 3
   సి) 2, 4 డి) 1, 2, 3, 4
7. **కింది వాటిని జతపరచండి?**
   1) స్వసమూహం ఎ) గతి శీలకమైనది
   2) సామాజిక సమూహం గల సమూహం బి) ఒక సభ్యుడు తన సమూహాన్ని తనదిగా భావిస్తే ఆ సభ్యుడు
   3) సమూహం సి) సాధారణ ప్రయోజనం కోసం ఏర్పడేది
   4) సమాజం డి) ప్రత్యేక ప్రయోజనం కోసం ఏర్పడినది
   1) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి 2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
8. **విభిన్న సామాజిక సాంస్కృతిక వైవిధ్యం గల భారతదేశంలో ఏకత్వానికి దోహదపడిన కారణం ఏది?**
   1) సంక్షేమ పాలన
   2) రాజ్యాంగం
   3) ప్రజల మధ్య వృత్తిపరమైన పరస్పర ఆధారిత
   4) జాతీయ పండుగలు
   ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
   సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
9. **సంస్కృతి గురించి కింది వాటిని పరిశీలించండి.**
   1) సంస్కృతి సంశ్లిష్టం, అతి చిన్న సంస్కృతి యూనిట్
   2) సంస్కృతిని నిర్ణీత సమూహ సభ్యులు ఉమ్మడిగా పంచుకుంటారు
   3) ప్రజల శారీరక, జైవిక లక్షణాలను సంస్కృతి నిర్ధారిస్తుంది
   4) ప్రతి సంస్కృతి సమగ్రమైనది
   పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
   ఎ) 1, 2 బి) 2, 3
   సి) 2, 4 డి) 1, 2, 3
10. **జాతి అనే పదం దేన్ని సూచిస్తుంది?**
    1) ఒకే రకమైన జన్యుమూలాలున్న వారిని సూచిస్తుంది
    2) ఒకే రకమైన మతాన్ని పాటిస్తున్న వారిని సూచిస్తుంది
    3) ఒకే రకమైన సంస్కృతిని కలిగి ఉన్న వారిని సూచిస్తుంది
    4) ఒకే రకమైన వృత్తిని అనుసరిస్తున్న వారిని సూచిస్తుంది
    ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
    సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
11. **కింది ఎవరిలో మాతృస్వామ్య సమాజ లక్షణాలు కనబడతాయి?**
    1) చోటా నాగపూర్ హోలు
    2) హిమాలయ కాశీలు
    3) లాదాఖి భోటీలు
    4) నీలగిరి తోడాలు
    ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
    సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
12. **కింది వాటిని పరిశీలించండి?**
    1) సోషియస్ అంటే కామ్రేడ్ అని అర్థం
    2) సోషియాలజీ అనే పదాన్ని మొదట ఫ్రాన్స్‌కు చెందిన ఆగస్ట్ కామ్టే వాడారు
    3) భారత సమాజ శాస్త్ర పితామహుడు జి.ఎస్.ఘుర్యే
    4) సమాజ శాస్త్రం మొదట భారత్‌లో పుట్టింది
    పై స్టేట్‌మెంట్లలో సరైనవి ఏవి?
    ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
    సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4

గ్రూప్స్ ప్రత్యేకం
సోషియాలజీ

13. **సమాజం అంటే?**
    ఎ) ప్రజలతో కూడుకుని పరస్పర చర్యలు, విలువలున్న ఒక వ్యవస్థీకృత సమూహం
    బి) ప్రజలతో కూడుకుని విలువలు, ప్రమాణాలు లేని సమూహం
    సి) ప్రజలతో కూడుకుని నిత్య సంఘర్షణలతో ఉండే సమూహం
    డి) ప్రజలతో కూడుకుని సంపూర్ణ సహకారంతో ఉండే సమూహం
14. **కింది వాటిని జతపరచండి?**
    1) ప్రకార్య వాదం ఎ) స్పెన్సర్స్
    2) భౌతిక వాదం బి) మార్క్స్
    3) వైయక్తిక వాదం సి) కామ్టే
    4) తార్కిక పాజిటివిజం డి) రాడ్‌క్లిఫ్ బ్రౌన్
    ఎ) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
    బి) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
    సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    డి) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
15. **భారతదేశ సమాజం ఇంత వైవిధ్యం సంతరించుకోవడానికి గల కారణం?**
    1) వివిధ వృత్తులకు, జీవన విధానాలకు కేంద్రంగా ఉండటం
    2) వివిధ భౌగోళిక ప్రాంతాల్లో విస్తరించి ఉండటం
    3) విభిన్న మతాలకు కర్మ స్థలంగా ఉండటం
    4) సుదీర్ఘ కాలం పాటు విదేశీయుల వలసలకు కేంద్రంగా ఉండటం
    ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
    సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
16. **కింది వాటిని జతపరచండి?**
    1) హెర్బర్ట్ రిస్లే ఎ) 7 రకాలు
    2) బి.ఎస్.గుహ బి) 6 రకాలు
    3) బ్లూమన్ బాచ్ సి) 5 రకాలు
    4) ఇక్స్‌టెడ్ డి) 4 రకాలు
    ఎ) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
    బి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    సి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
    డి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
17. **కింది వాటిని జతపరచండి?**
    1) చాతుర్వర్ణాలు ఎ) సాత్విక, రజో, తమో
    2) ఆశ్రమాలు బి) దేవ రుణం, పితృ రుణం, రుషి రుణం, అతిథి రుణం
    3) పురుషార్థాలు సి) ధర్మ, అర్థ, కామ, మోక్ష
    4) రుణ వ్యవస్థ డి) బ్రహ్మచర్యం, గృహస్థ, వానప్రస్థ, సన్యాస
    5) గుణాలు ఇ) బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర
    ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ బి) 1-బి, 2-సి, 3-డి, 4-ఇ, 5-ఎ
    సి) 1-డి, 2-ఇ, 3-ఎ, 4-బి, 5-సి డి) 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
18. **కింది వాటిలో భారత సమాజం లక్షణం కానిదేది?**
    1) కల్చరల్ హెటిరోజెనిటీ
    2) రేసియల్ హోమోజెనిటీ
    3) కల్చరల్ హోమోజెనిటీ
    4) రేసియల్ హెటిరోజెనిటీ
    ఎ) 1, 2, 3 బి) 2, 3
    సి) 1, 2, 3, 4 డి) 1, 3, 4
19. **కింది వాటిని జతపరచండి?**
    1) నీగ్రిటోలు ఎ) వీరు ఆఫ్రికా నుంచి అరేబియా మీదుగా భారతదేశానికి వచ్చారు
    2) ప్రోటో ఆస్ట్రలాయిడ్‌లు బి) పశ్చిమ ఆసియా నుంచి భారతదేశానికి వచ్చారు
    3) నార్డిక్‌లు సి) వీరు ఇరాన్ ప్రాంతం నుంచి వలస వచ్చారు
    4) మంగోలాయిడ్స్ డి) భారతదేశానికి వచ్చి స్థిరపడిన వారిలో చివరివారు
    ఎ) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ బి) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
    సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి డి) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
20. **కింది వాటిని జతపరచండి?**
    1) ది గోల్డెన్‌బఫ్ ఎ) జె.బి. ఫ్రేజర్
    2) సోషల్ స్ట్రక్చర్ బి) జి.పి ముర్డాక్
    3) ది మదర్స్ సి) ఆర్. బ్రీ ఫౌల్ట్
    4) ఆరిజన్ ఆఫ్ సివిలైజేషన్ డి) జె. లుబ్బక్
    ఎ) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి బి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
    సి) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి డి) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
21. **డైనారిక్‌లు ఎక్కువగా ఎక్కడ ఉన్నారు?**
    ఎ) ఉత్తరప్రదేశ్, పంజాబ్
    బి) కూర్గ్, ఒడిశా
    సి) గుజరాత్, బెంగాల్
    డి) ఒడిశా, బెంగాల్
22. **యజమాన్ అనే పదానికి గల అర్థం ఏమిటి ?**
    ఎ) యజ్ఞం చేసేవాడు అని అర్థం
    బి) యజమాని అని అర్థం
    సి) పోషించే వాడు అని అర్థం
    డి) భూస్వామి అని అర్థం
23. **భారతదేశ సమాజంలో ఉన్న గ్రామాల లక్షణం కానిది?**
    1) సాంస్కృతిక వైవిధ్యత
    2) సాంస్కృతిక ఏకరూపకత
    3) అల్ప సామాజిక గతిశీలత
    4) అధిక సామాజిక గతిశీలత
    ఎ) 1, 2 బి) 1, 2, 3
    సి) 2, 3 డి) 1, 4
24. **కింది వాటిలో సరైనది?**
    1) భారతదేశంలో 7 రకాల వర్గాలు ఉన్నాయని మెగస్తనీస్ అభిప్రాయపడ్డాడు
    2) రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ ద్వారా 22 భాషలు గుర్తించారు
    3) వ్యక్తుల మధ్య ఉమ్మడిగా ఆచరించే భేదాలే భిన్నత్వం
    ఎ) 1, 2 బి) 2, 3
    సి) 1, 3 4) 1, 2, 3

సమాధానాలు

1-డి	2-బి	3-బి	4-ఎ
5-సి	6-సి	7-సి	8-డి
9-సి,	10-ఎ	11-బి	12-ఎ
13-ఎ	14-ఎ	15-డి	16-బి
17-డి	18-బి	19-సి	20-బి
21-బి	22-ఎ	23-డి	24-డి

బి.పురుషోత్తం రెడ్డి
జీనియస్ పబ్లికేషన్స్
హైదరాబాద్